తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
25 ఏప్రిల్ 2026
పేజీలు : 8
Follow :



## అక్రమ ఇసుక తవ్వకాలపై కఠిన చర్యలు

### కలెక్టర్ బి చంద్ర శేఖర్ హెచ్చరిక






**నల్లగొండ ప్రతినిధి,ఏప్రిల్ 24,జనంసాక్షి:** జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు, చెరువుల మట్టి తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్‌తో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓలు, తహసీల్దార్లు, డీఎస్పీలు, ఎంపీడీవోలు, ఇతర అధికారులతో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అనుమతి లేకుండా ఎక్కడైనా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తే సంబంధిత వాహనాలను తక్షణమే సీజ్ చేయాలని స్పష్టం చేశారు. చెరువుల నుంచి మట్టి తీసినా అనుమతి తప్పనిసరి అని, ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వ అవసరాల కోసం మట్టి వినియోగానికి ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన ఇసుకను చట్టబద్ధంగా అందుబాటులో ఉంచాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త ఇసుక రీచ్‌లను ప్రతిపాదించాలని తెలిపారు. అనేశ్వరం గుట్ట చెరువు, కనగల్లు తిమ్మన్నగూడెం చెరువుల వద్ద అక్రమ తవ్వకాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను నిబంధనల ప్రకారం సరఫరా చేస్తామని చెప్పారు. వేములపల్లి మండలం బొమ్మకల్లు, రావులపెంట ప్రాంతాల్లో కొత్తగా రెండు ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేయాలని, దేవరకొండలో కూడా అవసరాన్ని పరిశీలించాలని సూచించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ అక్రమ తవ్వకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణా లేదా మట్టి తవ్వకాలు గుర్తిస్తే వెంటనే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. డ్రైవర్లతో సమావేశాలు నిర్వహించి చట్టబద్ధ విధానాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేసి రెండు మూడు రోజుల్లో అక్రమ తవ్వకాలను నియంత్రించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మైనింగ్ జిల్లా అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## సూర్యాపేట మున్సిపాలిటీని ప్రథమ స్థానంలో నిలపాలి క్షేత్రస్థాయిలో ఆర్‌పిల పాత్ర కీలకం

### మెప్మా ఆర్‌పిల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తా -ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**సూర్యాపేట (జనంసాక్షి):** మెప్మా ఆర్పీల వేతనాలు, సమస్యల పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని స్టార్ బ్యాంకెట్ హాల్ లో జరిగిన పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా సమాఖ్య అధ్యక్షులు, రిసోర్స్ పర్సన్లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, వైస్ చైర్మన్ ఎండీ.షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, అధికారులతో కలిసి పాల్గొని మాట్లాడారు. పట్టణ పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో, పేదరిక నిర్మూలనలో మెప్మా ఆర్‌పిల పాత్ర అత్యంత కీలకం అని అన్నారు. 16 సంవత్సరాల క్రితమే అవార్డు పొందామని,ఇప్పుడు కూడా అవార్డు వచ్చేలా పని చేయాలన్నారు. చేసే పని పట్ల భయం, భక్తి ఉండాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు నమ్మకంతో అధికారం ఇచ్చారని, వారికి నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మహిళా మిగతా 9లో

## ఉపాధి హామీ పనుల ఆకస్మిక తనిఖీ

### ఎంపీడీవో సునీత

**నూతనకల్ ఏప్రిల్ 24 (జనంసాక్షి):** మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో సునీత శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు అలాగే పని ప్రదేశం లో షేడ్, టెంట్, త్రాగునీరు ఏర్పాటు చేయాలని ఏపీఓ శ్రీరాములును ,ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు వెజ్ సీకార్స్ కు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని



పంచాయతీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్స్ కి తెలియజేశారు ఈ తనిఖీ లో ఏపీవో శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి సుధాకర్,వెజ్ సీకార్స్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ శంకర్ ది ప్రభుత్వ హత్యయే

### మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి

**యాదాద్రి, కరస్పాండెంట్ (జనంసాక్షి) ఏప్రిల్ 24** ఆర్టీసీ డ్రైవర్ శంకర్ ది ప్రభుత్వ హత్యయే అని మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి అన్నారు. శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శిం చేందుకు వెళుతున్న తనను అక్రమంగా అరెస్టు చేసి తీసుకురావడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో పబ్బం గడుపుతుందని ఎన్నికల హామీలను అమలు చేయడం లేదని అన్నారు. కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి కానీ రెండున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ప్రజలు నరకాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుందని కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధ అబద్ధత భావంతో పాలను కొనసాగిస్తుందన్నారు.



ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం ఆర్టీసీనీ ప్రభుత్వంలో విలీనం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, జానీ అప్రోచ్, మాజీ జెడ్పిటిసి మొగుల్ల శ్రీనివాస్, కొమురెల్లి సంజీవరెడ్డి, పల్సం రమేష్, పడమటి మమత, మద్దెల మంజుల, పల్సం రాజు, పబ్బు స్వామి, బల్గురి నరేష్ రెడ్డి, పోలేపాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన ఆలోచించి సమ్మె విరమించాలి

### గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ ప్రతినిధి,ఏప్రిల్ 24,జనంసాక్షి:** తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నల్గొండ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు ముఖ్య అంశాలపై మాట్లాడారు. ఆర్‌టీసీ కార్మికులు, ప్రభుత్వం పట్టుదలతో ముందుకు వెళ్లకుండా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సమ్మెను విరమించే దిశగా ఆలోచించాలని సూచించారు. ఆర్టీసీ కార్మికుడు శంకరయ్య గౌడ్ ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని పేర్కొంటూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సమస్యలకు పరిష్కారం చర్చల ద్వారానే సాధ్యమని, ఆత్మహత్యల వలన కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని అన్నారు. యసంగి ధాన్యం కొనుగోళ్లపై స్పందిస్తూ, కొనుగోళ్లు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. అయితే ఈసారి 'తాలు' సమస్య రైతులను ఇబ్బంది పెడుతోందని, అది ప్రధానంగా విత్తనాల వల్లే వస్తుందని అధికారులు తెలిపినట్టు పేర్కొన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోయే అవకాశం ఉన్నందున, ధాన్యాన్ని మిల్లులకు త్వరగా తరలించాలని కోరారు. రైతు బంధు పథకం పూర్తిగా అందలేదన్న అసంతృప్తి రైతుల్లో ఉందని చెప్పారు. రైతు బంధు, రైతు బోనస్ రెండింటి అమలు ప్రభుత్వానికి ఆర్థిక భారం అవుతుందని అంగీకరించారు. ఈ నేపథ్యంలో రైతులకు ఏ పథకం మేలు చేస్తుందో ఆలోచించి, కనీసం ఒక పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోలు లేకపోవడంతో అక్కడి రైతులు తెలంగాణకు వచ్చి ఎక్కువ ధరకు



విక్రయిస్తున్నారని, ఇది రాష్ట్ర రైతాంగానికి నష్టం కలిగిస్తోందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రాన్ని ధాన్యం కొనుగోలు విషయంలో సహాయం చేయాలని కోరినా స్పందన రాలేదని చెప్పారు. ప్రతిపక్షాలు వాస్తవాలను పక్కనపెట్టి రాజకీయాలు చేయడం తగదని విమర్శించారు. కాళేశ్వరం అంశంలో పి.సి. ఘోష్ కమిషన్ విషయమై హైకోర్టు ఎవరికి క్లిన్ చిట్ ఇవ్వలేదని తెలిపారు. సెక్షన్ 8 ప్రకారం నోటీసులు ఇవ్వకపోవడంతో హరీష్ రావు, కే. చంద్రశేఖర్ రావు పై చర్యలు తీసుకోవద్దని హైకోర్టు పేర్కొన్నదని చెప్పారు. యువత రాజకీయాల్లోకి రావాలని, వారికి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. తాను పోటీ చేసే విషయాన్ని అప్పటి రాజకీయ పరిస్థితుల ఆధారంగా నిర్ణయిస్తానని తెలిపారు.



సూర్యాపేటలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాదిని శుక్రవారం సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు.ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారిని కోరారు.





# ఆర్టీసీ కార్మికుల ఇచ్చిన హామీలను నెరవేర్చండి

## మాజీ అసెంబ్లీ స్పీకర్ మధుసూదనా చారి

**వలిగొండ, ఏప్రిల్ 24 (జనంసాక్షి)**

ఆర్టీసీ కార్మికులు కోరికలు నెరవేర్చాలని మాజీ అసెంబ్లీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట కు చెందిన శంకర్ గౌడ్ మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించడానికి శుక్రవారం వెళ్తుండగా ఆలేరులో ఆయన్ను అరెస్టు చేసి వలిగొండ పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఉచిత బస్సు సౌకర్యంతో ఇమేజ్ పెంచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులు అడిగేవి ఎన్నికల మేనిఫెస్టో పొందుపరిచిన అని వెంటనే ఆర్టీసీ కార్మికుల కోరికలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తుమ్మల వెంకటరెడ్డి, మొగుళ్ళ శ్రీనివాస్ కొమురెల్లి సంజీవరెడ్డి , సర్పంచ్ పడమటి మమత, సర్పంచ్ మధ్యలో మంజుల,పల్సం రమేష్, పల్సంరాజు ,నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ ఎస్సీ అండ్ ఎస్టీ విద్యుత్ ఎంప్లాయిస్ జిల్లా కమిటీ ఎన్నిక

## భువనగిరి డివిజన్ అధ్యక్షులు గా బాలెంల దుర్గయ్య, సెక్రటరీ కే యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నిక

**అడ్డగూడూర్/ ఏప్రిల్ 24(జనంసాక్షి)**

యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 202/2010 యాదాద్రి భువనగిరి జిల్లా సర్వసభ్య సమావేశం భువనగిరి ఎల్లమ్మ టెంపుల్ దగ్గర అచ్యుత్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఆయనతో పాటు టీ.జీ ఎస్.పి.డీసీల్ కంపెనీ సెక్రటరీ ఎస్ .రాములు ట్రాన్స్కో ప్రెసిడెంట్ పి రాజనర్సు,సరూర్ నగర్ ప్రెసిడెంట్ పి.రవీందర్ హబ్సిగూడ సర్కిల్ ప్రెసిడెంట్ ఇ. జనార్ధన్ భువనగిరి ఏ.ఇ సాయి కృష్ణ ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా మరియు భువనగిరి డివిజన్ నూతన కమిటీ ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అసోసియేషన్ కార్మికుల పక్షపాతిగా పనిచేస్తూ ట్రేడ్ యూనియన్లకు దీటుగా కార్మికుల సమస్యలపై పోరాడుతుందని గుర్తు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఎం ఆర్ రవీందర్ జిల్లా సెక్రెటరీగా బొట్ల రాజేశ్వర్ చీఫ్ అడ్వైజర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. నరసింహ వైస్ ప్రెసిడెంట్లు గా వంగాల మల్లేష్, చీఫ్ అడ్వైజర్ పాపులు, ఆడెపు శ్రీకాంత్ అసిస్టెంట్ సెక్రెటరీగా నల్ల మహేష్ జిల్లా సలహాదారు పాపులు తదితరులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.భువనగిరి డివిజన్ అధ్యక్షులుగా బాలెంల దుర్గయ్య, డివిజన్ సెక్రెటరీగా కందుకూరు యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్ల నరేష్,వైస్ ప్రెసిడెంట్ పొడిచేటి మహేష్, గోవర్ధన్ బద్దుల శివ తదితరులు ను ఎన్నుకోవడం జరిగింది.



# హైకోర్టు తీర్పు కాంగ్రెస్కు చెంపపెట్టు

**జనం సాక్షి/ఆలేరు టౌన్, ఏప్రిల్ 22**

కాళేశ్వరంపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్కు చెంపపెట్టు అని ఆలేరు బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు పుట్ట మల్లేశం గౌడ్, గంగుల శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శుక్రవారం వారు మాట్లాడారు. తెలంగాణ ప్రాంత ప్రజలకు సాగు, తాగు నీరు అందించాలనే దృఢ సంకల్పంతో మాజీ సీఎం కేసీఆర్ పది సంవత్సరాలు కష్టపడి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే, కాళేశ్వరం కూలేశ్వరం అయిందని చెప్పిన సీఎం రేవంత్రెడ్డి ఈనాడు హైకోర్టు తీర్పుతో కనువిప్పు కలిగిందన్నారు. 24 గంటలు రైతులకు కరెంటు, నీరు అందించి, తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తే ఓర్వలేని కాంగ్రెస్ ప్రభుత్వ కేసీఆర్పై నిందలు మోపడం సరైన పద్ధతి కాదని వారు హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై వేసిన ఘోష్ కమిషన్ ... కాంగ్రెస్ ఘోష్ గా మారిందని వారు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలను నెరవేర్చకుండా ప్రజల మైండ్ డైవర్ట్ చేస్తూ కాలయాపన చేస్తుందని వారు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహార శైలిని మార్చుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మొరిగాడి వెంకటేశ్వర్లు, ఆడెపు బాలస్వామి,టంగుటూరు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ గ్యాధపాక నాగరాజు, మండల సెక్రటరీ జనరల్ రచ్చ రామనర్సయ్య, కోటగిరి పాండరి, ఎండి ఫయాజ్, బేతి రాములు, భానుచందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా గుర్తింపు హర్షనీయం

**మేళ్లచెరువు (జనంసాక్షి)**



శ్రీ వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తింపు ఎంతో శుభ పరిణామం అని, ఆర్యవైశ్య సామాజిక వర్గానికి దక్కిన గౌరవమని, మేళ్లచెరువు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వరగాని నాగరాజు అన్నారు. శ్రీ వాసవి మాత జయంతిని ప్రతి యేట వైశాఖ శుక్లపక్ష దశమి నాడు, తెలంగాణ రాష్ట్రం అధికార పండుగగా నిర్వహించాలని, జీవో జారీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## కొర్ర రాంసింగ్ నాయక్, సర్పంచ్ మైనంపల్లి

**దేవరకొండ, ఏప్రిల్ 24(జనంసాక్షి)**

మన గ్రామాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలం మైనంపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ అధ్యక్షతన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభ. నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలూ నాయక్, పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, వార్డు సభ్యులు కొర్ర లక్ష్మీ ప్రశాంత్,కొర్ర కిషన్ నాయక్,పులిజలా సంతోష వెంకట్, పులిజాల నాగరాజు, ఏ ఎన్ ఎం విజయ, స్వాతి, అంగన్వాడీ టీచర్లు కమలమ్మ. బుజ్జి. లచ్చి. ఆయా కలమ్మ. గ్రామస్థులు పాల్గొన్నారు.



# మత్స్యకారుల సొసైటీ అభివృద్ధికి పాటుపడుతా

## సొసైటీ నూతన కమిటీ ఎన్నిక..

**బీబీనగర్ (జనంసాక్షి) :**





మండలంలోని చిన్న రావులపల్లి, భట్టుగూడెం గ్రామాల మత్స్యకారుల కోపరేటివ్ సొసైటీ అభివృద్ధికి పాటుపడతానని సొసైటీ నూతన అధ్యక్షుడు గంగదేవి రాములు అన్నారు. మత్స్యకారుల కోపరేటివ్ సొసైటీ నూతన కమిటీని శుక్రవారం మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ గోద శ్రీనివాసులు సమక్షంలో శుక్రవారం అధికారికంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంగాదేవి రాములు ఎన్నిక కాగా ఉపాధ్యక్షుడు ఆడపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మేడబోయిన కృష్ణ, డైరెక్టర్లు దాసమోని రామారావు, పొలమోని రాజు, ఆడపల్లి నర్సింహ, ఆడపల్లి ఆగయ్య, మేడబోయిన రాములు, మేడబోయిన సత్యనారాయణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ మత్స్య శాఖ అధికారులు, సొసైటీ సభ్యులు, మత్స్యకారుల సహకారంతో సొసైటీని అభివృద్ధి చేస్తామని, మత్స్యకారులకు ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. అనంతరం నూతన కమిటీని మత్స్యకారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమిరె శ్రీకాంత్, సొసైటీ పెద్దలు దాసమోని నర్సింహ, పెద్ద నర్సింహ, కిషన్, సత్తయ్య, రామకృష్ణ, కుమార్, జంగయ్య, పొన్నాల నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## ○ ఆర్టీసీ డ్రైవర్ శంకర్ ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలి ○ పి వై ఎల్ డిమాండ్

**టేకులపల్లి,ఏప్రిల్ 24(జనంసాక్షి):** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి సమ్మె ను విరమణ చేసే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం( పివైఎల్ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పర్సిక రవి,జిల్లా అధ్యక్షుడు చింత నరసింహారావు,రాష్ట్ర కమిటీ సభ్యుడు వాంకుడోతు మోతిలాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.శుక్రవారం టేకులపల్లిలో పి వై ఎల్ జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ తోటకూరి సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ,2021నుండి వేతన సవరణ చేయాలనీ,ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనీ కోరుతూ గత మూడు రోజుల నుండి ఆర్టీసీ కార్మికులు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ప్రజాస్వామ్యంగా, శాంతియుత పద్ధతిలో నిరసన తెలియజేస్తున్నారని ఈ నిరసనకు ప్రజలు, ప్రయాణికులు సహకరించా లని కోరారు. అలాగే ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,ఆర్టీసీ ఆస్తులను కాపాడాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని, ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రైవేటు డ్రైవర్లు బస్సులను నడపడానికి రావద్దని ఆర్టీసీ కార్మికుల కడుపు కొట్టొద్దని వారిని కోరారు.అలాగే వరంగల్ జిల్లా నర్సంపేట డిపోలో మరణించిన శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆర్టీసీ కార్మికులు తొందరపడి ఎవరు ఆత్మ హత్యలకు పాల్పడొద్దని, పోరాటల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని,ఆర్టీసీ కార్మికులు సమస్య పరిష్కారం చేసేంతవరకు సమ్మె విరమించొద్దని, ప్రభుత్వాన్ని ప్రతిగటించాలని, ఆర్టీసీ కార్మికుల సమ్మె కు ప్రగతిశీల యువజన సంఘం (పివైయల్) కొత్తగూడెం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దత్తు ను తెలుపుతున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో పివైయల్ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ నోముల భానుచంధర్, జిల్లా నాయకులు అటికం శేఖర్, జోగా కృష్ణ, సాధనపల్లి రవి, ముసలి సతీష్, కోడెం రవి తదితరులు పాల్గొన్నారు.






# బద్దు తండాలో అన్నప్రాసన

**టేకులపల్లి, ఏప్రిల్ 24(జనంసాక్షి):** టేకులపల్లి మండలంలోని బద్దుతండాలోని అంగన్ వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమమును శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బద్దూ తండా సర్పంచ్ బానోతు నరేష్ హాజరై ఆయన చేతులు మీదుగా పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్యా కాంతారావు, వార్డు మెంబర్ భూక్య జయ, ఆశా వర్కర్ విజయ,అంగనవాడి టీచర్స్ సునీత, సుజాత, తుమ్మల చలక పాఠశాల ప్రధానో పాధ్యాయులు బాదావత్ ఫుల్ సింగ్, తల్లులు, గర్భిణీలు, గ్రామ పెద్దలు భూక్య నైజాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఎస్సీ ఁ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా 'అడెపు శ్రీకాంత్' ఎన్నిక

**మోటకొండూరు,ఎప్రిల్ 24(జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నెం. 202/2010) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భువనగిరి ఎల్లమ్మ టెంపుల్ సమీపంలోని అచ్యుత్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన అడెపు శ్రీకాంత్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా మరియు భువనగిరి డివిజన్ కమిటీలను ప్రకటించారు.జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన అడెపు శ్రీకాంత్‌ను రాష్ట్ర నాయకులు మరియు తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన అడెపు శ్రీకాంత్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ రంగంలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు/

# మే 11 నుండి మండలంలో 2026-2027 భారత జన గణ సర్వే ప్రక్రియ ప్రారంభం

### తాసిల్దార్ బ్రహ్మేశ్వర రావు

**కల్లూరు ఏప్రిల్ 24(జనంసాక్షి)** కల్లూరు మండలంలో 2026- 2027 సంబంధించి మే 11 నుండి కల్లూరు మండల వ్యాప్తంగా భారత జన గణ సమగ్ర సర్వే ప్రక్రియ ప్రారంభం అవుతుందని తాసిల్దార్ బ్రహ్మేశ్వర రావు తెలిపారు. సర్వే నిర్వహణపై మూడు దఫాలుగా కేటాయించిన బృందాలకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని అందరూ తప్పకుండా శిక్షణ తరగతులకు హాజరు కావాలని కోరారు.. శుక్రవారం కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత జనగణ సమగ్ర సర్వే శిక్షణ కార్యక్రమాన్ని తాసిల్దార్ బ్రహ్మేశ్వరరావు ప్రారంభించారు. మూడు విభాగాలుగా సూపర్వైజర్లు, ట్రైనర్స్ టెక్నికల్ అసిస్టెంట్లతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేటాయించిన వారు శిక్షణ తరగతులకు హాజరయ్యి మే 11న నుండి నెల రోజులపాటు జరిగే భారత జన గణ సమగ్ర సర్వే పకడ్బందీగా చేపట్టాలని కోరారు. జనగణన సర్వే సందర్భంగా ప్రజ లందరూ అందుబాటులో ఉండి అధికారులకు తమ కుటుంబా లలో ఉన్న సభ్యులను , పిల్లల వివరాలను తప్ప నిసరిగా నమోదు చేయించు కోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైలర్స్ పోట్రు మధు, సత్యం మరియు ఏఎస్ఓ లు కవిత, సెల్ఫీ డీలింగ్ అసిస్టెంట్ గోపాల్ రావు,టెక్నికల్ అసిస్టెంట్ ఉబ్బన నరేంద్ర శిక్షణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శంకర్ గౌడ్ అమరుడైన రోజును అపాయింటేడ్ " డే " గా ప్రకటించి త్యాగానికి తగిన గౌరవం ఇవ్వాలి

### జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు నాయక్

**దేవరకొండ, ఏప్రిల్ 24 (జనంసాక్షి)** ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ ఆత్మబలిదానం తీవ్రంగా కలిచివేస్తుందని జనసేన పార్టీ ముఖ్య నాయకులు చందు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ సంస్థను కాపాడేందుకు కార్మికుల హక్కుల కోసం ప్రాణ త్యాగం చేసిన శంకర్ గౌడ్ కు ఘన నివాళులు అర్పిస్తూ.. హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలే తప్ప ఇలాంటి ఆత్మా బలిదానాలకు ఎవ్వరూ వడిగట్ట వద్దని సూచించారు. శంకర్ గౌడ్ మృతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే బాధ్యత అని, ప్రభుత్వ ఆలసత్వం నిర్లక్ష్యం వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చిందని అన్నారు. అధికారంలోకి రాగానే ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేస్తామని, ఇతర అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి మాట తప్పడం వలన ఈ దుస్థితి వచ్చిందని, మేనిఫెస్టో ఇచ్చిన వాగ్దానాలు సైతం అమలు చేయకుండా... ఇంకెన్నాళ్లు కాలం గడుపుతారని అన్నారు. ఆర్టీసీ కార్మికుల న్యాయ ఆవేదన పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం తక్షణమే సమస్యలు పరిశీలించాలని, చర్యలు ప్రారంభించి కార్మికుల విశ్వాసం కల్పించాలన్నారు. శంకర్ గౌడ్ అమరుడైన రోజును అపాయింట్మెంట్ "డే గా ప్రకటించి ఆయన త్యాగానికి తగిన గౌరవం ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు.ఆర్టిసి కార్మిక సోదరులారా మీరు చేసిన పోరాటానికి మేము అంతా అండంగా ఉంటామని,భయానికి లోను కాకండ కలిసికట్టుగా న్యాయబద్ధంగా పోరాడుదామని తెలిపారు. తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల గోసను జనసేన పార్టీ అధినేత పవన్ దృష్టికి తీసుకువెళ్లే విధంగా రాష్ట్రస్థాయి నాయకులతో చర్చిస్తామని జనసేన పార్టీ ఆర్టీసీ సంస్థను కాపాడుకునే విధంగా కృషి చేస్తామని తెలిపారు.






# రేవంత్ రెడ్డికి చెంప చెల్లుమనేలా హైకోర్టు తీర్పు

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్

**అడ్డగూడూర్/ఏప్రిల్ 24(జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర దురదృష్టం ఏంటంటే ఓటుకు నోటు దొంగనే మన రాష్ట్ర ముఖ్యమంత్రి అవడం అని అడ్డగూడూర్ మండల కేంద్రములో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మెన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్ లు అన్నారు.రేవంత్ రెడ్డి తప్పు చేసి జైలుకు పోయివచ్చినట్లు అందరు అలాగే తప్పు చేస్తారని భావించి నన్ను ఎలాగు జైలుకు పంపారో అలాగే కేసిఆర్, కేటిఆర్,హరీష్ రావులను ఎలాగైనా ఇబ్బంది పెట్టాలనే దురుద్దేశంతో పదే పదే వారిపై తప్పుడు కేసులు పెడుతు నాన ఇబ్బందులకు గురిచేస్తుంటే హైకోర్టు రేవంత్ రెడ్డికి చెంప చెల్లుమనేలా తీర్పును ఇచ్చిందని ఆయన అన్నారు.తెలంగాణ రైతన్నలు వరిసాగు కోసం పలుఇబ్బందులు పడుతుంటే నీళ్ళను వదలలేని నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు.మనం 1000 నుండి 2000 వేల స్కోయర్ పీట్ల భవనం నిర్మిస్తే నే పిల్లర్లు ఒకటో రెండో కుంగుతాయని అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు 94 వేల కోట్లతో ప్రపంచంలోనే పెద్ద ఎత్తున్న మోటార్లు పెట్టి రైతులకు మేలు చేసే మహోన్నతమైన కార్యక్రమం చేపట్టినప్పుడు అందులో రెండు పిల్లర్లు కుంగిపోతే ఇదే అదునుగా పదే పదే తప్పుడు ప్రచారాలు, చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి దర్శనాల అంజయ్య,మాజీ సింగిల్ విండో చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ పూజారి వనజ సైదులుగౌడ్,మాజీ ఎంపీటీసీ పూలపెల్లి జనార్ధన్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి,సర్పంచులు మందుల రేణుక కిరణ్,మాజీ కో ఆప్షన్ మెంబర్ మాథాను ఆంథోని,బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు లింగాల అశోక్ గౌడ్,ఉప సర్పంచ్ వరిగడ్డి లోకేష్,బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు,వెంపర్ల నర్సిరెడ్డి, జక్కుల రవి, జక్కుల యాదగిరి,దాసరి బాలరాజు,పిల్లి గంగయ్య,పోన్నాల నవీన్ కుమార్,చిప్పలపల్లి నరేందర్,గూడెపు పరమేష్, బాలెంల బాబురావు, పయ్యావుల మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు..



# మారుమూల గ్రామాల్లో 'బిఎస్ఎన్ఎల్' సేవలు మెరుగుపరచాలి

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 24:(జనంసాక్షి)**

గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ సమస్యలను తక్షణమే పరిష్కరించి, వినియోగదారులకు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందించాలని టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ(టీఏసీ) సభ్యులు బిఎస్ఎన్ఎల్ అధికారులను కోరారు. శుక్రవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో టీఏసీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న నెట్‌వర్క్ ఇబ్బందులపై కమిటీ సభ్యులు అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.సమావేశంలో కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, మచ్చా రామారావు, సత్యనారాయణ రెడ్డి తదితరులు మాట్లాడుతూ పలు కీలక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

**అనేక అంశాల ప్రస్తావన..**

కూసుమంచి ప్రాంతంలో ఇంటర్నెట్ సేవలు అత్యంత పేలవంగా ఉన్నాయని, ఈ సమస్యను పరిష్కరించాలని, వినియోగదారుల కోసం బీఎస్ఎన్ఎల్ ఖమ్మం కార్యాలయంలో సిమ్ కార్డులు నిరంతరం అందుబాటులో ఉంచాలని కోరారు. బోనకల్, చింతకాని మండలాల్లో నెట్‌వర్క్ పరిధిని విస్తరించేందుకు మరిన్ని నూతన టవర్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.గోవిందాపురం గ్రామంలో బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ అస్సలు అందడం లేదని, అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి పరిశీలించాలని కోరారు. వైరా, బ్రాహ్మణపల్లి, ఉప్పలమడక గ్రామాల్లో నెలకొన్న సిగ్నల్ సమస్యలను పరిష్కరించాలన్నారు.



**నూతన టవర్ల ఏర్పాటుకు తీర్మానం..**

ఖమ్మం రూరల్ మండలం కస్నా తండా, నగరంలోని ఇందిరానగర్, గోశాల ప్రాంతాల్లో మెరుగైన సిగ్నల్ కోసం నూతన టవర్ల ఏర్పాటు అంశాన్ని త్వరితగతిన ఆచరణలోకి తేవాలని సమావేశం తీర్మానించింది.

**అధికారుల అభయం..**

టీఏసీ సభ్యుల విజ్ఞప్తులపై బిఎస్ఎన్ఎల్ డీజీఎం రాజశేఖర్, ఏజీఎం స్పందిస్తూ.. సమస్య తీవ్రతను బట్టి ప్రాధాన్యత క్రమంలో అవసరమైన చోట కొత్త టవర్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ రఘురాంరెడ్డి సూచనల మేరకు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి, సిగ్నల్, ఇంటర్నెట్ సేవలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## కరెంట్ పోల్ డ్యామేజ్ చేసినందుకు విద్యుత్ శాఖ స్టేషన్ లో ఫిర్యాదు

**ములకలపల్లి ఏప్రిల్ 25 జనంసాక్షి :**

మండలంలోని కొత్తగంగారం అటవీ ప్రాంతంలో పాల్వంచ మార్గానికి వెళ్తున్న హైదరాబాద్ కి చెందిన లారీ అదుపుతప్పి పొదలలోకి వెళ్లి 33 కెవి లైన్ కలిగిన కరెంట్ ఫోన్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కరెంటు స్తంభం పూర్తిగా ఇరిగి ముక్కలైంది. ఈ సంఘటనపై ట్రాన్స్కో ఏఈ సతీష్ మొలకలపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. దీనిపై ఏఈ సతీష్ ని వివరణ కాలుగా స్తంభం విరిగిన మాట వాస్తవమే అని దానికోసమని లారీపై కంప్లైంట్ చేయడం జరిగిందని, రేపు పై అధికారులు పరిశీలించి డామేజ్ జరిగిందానికి డిడి రూపంలో విద్యుత్ శాఖకు జరిమానా తీసుకుంటామని తెలిపారు.

## భద్రాద్రి క్షేత్ర దర్శిని డాక్యుమెంటరీ విడుదల

**భద్రాచలం ఏప్రిల్ 24 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దివ్యక్షేత్ర మహిమాన్విత చరిత్రను, ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రతిబింబించే "భద్రాద్రి క్షేత్ర దర్శిని" డాక్యుమెంటరీ ఇప్పుడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ డాక్యుమెంటరీలో భద్రాచలం ఆలయ చరిత్ర, శ్రీ సీతారాముల వైభవం, గోదావరి తీరపు పవిత్రత, అలాగే ఈ క్షేత్రానికి సంబంధించిన విశేషాలను అద్భుతమైన దృశ్య రూపంలో అందించారు. భక్తి, సంస్కృతి, చరిత్ర అన్ని కలిసి ఒక ఆధ్యాత్మిక అనుభూతిని ప్రేక్షకులకు అందించేలా ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ డాక్యుమెంటరీ ప్రముఖ ఓటిటి ప్లాట్ ఫామ్ 'ఏ హెచ్ ఏ' తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ఆహా ఓటిటి లో ప్రసారం అవుతున్నందువల్ల భక్తులకు, చరిత్రాభిమానులకు ఇది ఒక అరుదైన అనుభవంగా నిలుస్తుందని చెప్తున్నారు. ఈ డాక్యుమెంటరీకి సహకరించిన ప్రతి ఒక్కరికి భద్రాద్రి క్షేత్ర దర్శిని టీమ్ రామావఝుల కృష్ణ ప్రభాత్ శర్మ, నిర్మాత సాయి భారతి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.అలాగే ప్రేక్షకులందరూ ఈ డాక్యుమెంటరీని వీక్షించి ఆశీర్వదించాలని కోరారు.

## మేళ్లచెర్వు మండల కేంద్రంలో అంగన్వాడీ బాలల యూనిఫాంల ప్రారంభం



**మేళ్లచెరువు (జనంసాక్షి)**

మేళ్లచెర్వు మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారుల కోసం యూనిఫాంలను సర్పంచ్ పద్మావతి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ రాజేందర్ రెడ్డి, ఎంపీడీఓ అజ్గర్ అలీ అతిథులుగా పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి ఫరీద్ , అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు, వారి తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.చిన్నారులకు యూనిఫాంల పంపిణీ ద్వారా వారి పాఠశాల పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు, సమానత్వ భావనను పెంపొందించడమే లక్ష్యమని అంగన్‌వాడీ విస్తరణ అధికారి త్రివేణి తెలిపారు.



## కారుణ్య బాలల ఆశ్రమానికి బియ్యం వితరణ

**భద్రాచలం ఏప్రిల్ 24 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలంలో కారుణ్య బాలల ఆశ్రమం లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్, జిల్లా వి 106 ఎ గవర్నర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ తాజా మాజీ అధ్యక్షులు ప్రోగ్. గోల్డెన్ కే సి జి ఎఫ్ చారుగుళ్ల శ్రీనివాస్, వారి టీమ్ కారుణ్య అనాధ ఆశ్రమంలో శుక్రవారం 25 కేజీల బియ్యం సంచిని అందజేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రతి నెల 25 కేజీల బియ్యం అనాధాశ్రమానికి అందజేస్తున్నామని తెలియజేశారు.

## ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి: ఐ ఎఫ్ టి యు

**గుండాల, ఏప్రిల్ 24(జనంసాక్షి,);**

ఆర్టీసీ కార్మికులు గత మూడు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె ను ప్రభుత్వం జోక్యం చేసుకొని చర్చలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సామాఖ్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి .ప్రసాద్ ,ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు యాసారపు వెంకన్నలు విలేఖరుల సమావేశంలో డిమాండ్ చేశారు . గుండాలలో జరిగిన ఐ ఎఫ్ టి యు ఏరియా కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని పెండింగ్ లో ఉన్న రెండు పీఆర్సీలను వెంటనే అమలు చేయాలని వారి జీవో లను వెంటనే గెజిట్ చేసి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెను విస్తరింప చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని అంతేకానీ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని వారు అన్నారు. ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ కార్మికుడు కోలా శంకర్ గౌడ్ కు ఐఎఫ్ టి యు గుండాల ఏరియా కమిటీ సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో గడ్డం నాగేష్ వానపాకుల లాలయ్య చంద్యా తాటి కృష్ణ మెంతిన నగేష్ కిరణ్ రవి తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**○ప్రాణత్యాగం చేసిన కార్మికుడికి న్యాయం కోరుతూ రోడ్లెక్కిన కార్మిక లోకం..**

**○గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కార్మికుల డిమాండ్..**

**○కార్మికుల భద్రత భవిష్యత్తు కు ప్రభుత్వం న్యాయం చేయాలి.,**

**మణుగూరు, ఏప్రిల్ 24 (జనంసాక్షి):**

శంకర్ గౌడ్ బలిదానం వృథా కాకూడదు? ఆర్టీసీ కార్మికుల ఆవేదనకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని పలు రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు డిమాండ్ చేశారు.శుక్రవారం మణుగూరు బస్ డిపో ఎదుట ఉద్యోగ కార్మిక సంఘాల నేతలు సంతాపం తెలుపుతూ డిపో నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) కార్మికుల సమ్మె రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సాగుతున్న ఉద్యమంలో ఒక కార్మికుడు ప్రాణత్యాగం చేయడం పరిస్థితి తీవ్రతను స్పష్టంగా చాటుతోంది. ఈ బలిదానం ప్రభుత్వ హృదయాన్ని కదిలించలేకపోతే? ప్రజాస్వామ్య విలువలకే ప్రశ్నార్థకంగా మారుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.న్యాయం కోసం ఈ రోజు నిర్వహించిన భారీ ర్యాలీలో వేలాది మంది కార్మికులు, ప్రజాసంఘాలు, మద్దతుదారులు పాల్గొన్నారు. "మా బతుకులు రాజకీయాలకు బలి కావద్దు", "బలిదానం చేసిన కుటుంబానికి న్యాయం చేయాలి" అంటూ నినాదాలు మార్మోగాయి.



**కార్మికుల ఆవేదన:**

రోజూ ప్రయాణికుల భద్రత కోసం ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వర్తించే కార్మికులు? ఈ రోజు తమ భవిష్యత్తు కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి రావడం పాలనా వైఫల్యానికి నిదర్శనమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి రోజు విధులకు వెళ్లినప్పుడు అక్కడ ప్రయాణికులతో తిట్లు దెబ్బలు తిని బాధని తనలోని ఉంచుకొని ఆర్టీసీ నష్టం రాకుండా రాత్రి పగలు ఎంతో కష్టపడి పని చేస్తున్న కార్మికులను గుర్తించక పోతే ఎలా మనోవేదనకు గురవుతున్నారు.

**పలు రాజకీయ పార్టీల మద్దతు:**

మూడవరోజు ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సిపిఐ, టిడిపి, సీపీఐ (ఎంఎల్ )మాస్ లైన్ , బీసీ సంఘం ప్రజా సంఘాల సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం శంకర్ గౌడ్ మృతికి సంతాపం తెలిపారు.ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు కార్మికుల డిమాండ్లు అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆర్టీసీని ప్రభుత్వ రంగ సంస్థలో విలీనం చేస్తామన్న హామీ అమలు చేయాలని , ఆర్టీసీ కార్మికులకు పని భద్రత కల్పించాలని, ప్రభుత్వం కార్మికులకు ఇస్తా అన్న అగ్రిమెంట్లు వెంటనే ఇవ్వాలని, చనిపోయినటువంటి శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని,ముక్తకంఠంతో ఏకాభిప్రాయంతో పలు రాజకీయ పార్టీ, కుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే శాంతి చర్చలు జరిపి ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి చలపతిరావు ,పట్టం నారాయణ దొర టీడీపీ సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ రూపు రెడ్డి మధుసూదన్ రెడ్డి సిపిఐ (ఎంఎల్), బి సి నాయకులు సోమేశ్వర గౌడ్,సిఐటియు జిల్లా నాయకులు రాంబాబు,టీఎంయూ జిల్లా నాయకులు కృష్ణ,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మురళి, ఆర్టీసీ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రజల దాహం తీర్చే చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరం

## పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, ఎస్ఐ కూచిపూడి జగదీష్

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 24 (జనంసాక్షి):** వేసవిలో ఉష్ణోగ్రతలు తీవ్రతరం అవుతున్న తరుణంలో ప్రజల దాహం తీర్చేందుకు మేకల తండా గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ గణేష్ సతీమణి జ్యోతి దంపతుల ఆధ్వర్యం లో ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి వెంబడి మేకల తండా స్టేజీలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా పాలేరు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ హాజరయ్యారు. చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయటం ఎంతో అభినందనీయమని వారన్నారు. ఈ చలివేంద్రం బాటసారిలకు వాహనదారులు రైతు కూలీలు విద్యార్థులు ప్రయాణికులకు మంచినీటి ఎంతో ఉపయోగపడుతుందని వారు అన్నారు. గుగులోత్ గణేష్ మంచి స్నేహశీలి ఆపద లో ఉన్నవారికి సహాయ సహకారాలు అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో గణేష్ ముందు వరుసలో ఉంటాడని గణేష్ ని వారు ప్రశంసించారు. గణేష్ లాంటి వ్యక్తిత్వం ఉన్న మంచి మనిషి నీ ఆదర్శంగా తీసుకొని యువత సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని వారన్నారు ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్, జడల నగేష్, మేకలతండా సర్పంచ్ లక్ష్మి, మేడిదపల్లి సర్పంచ్, మోర అనిల్ రెడ్డి, మేకల తండా ఉప సర్పంచ్ వీరు గ్రామ వార్డ్ మెంబర్లు భూక్య బాలకృష్ణ. బోడ వీరన్న. బోడ శారద. బానోత్ భద్రమ్మ గ్రామ పెద్దలు భూక్య మంగ్యా. బూడియా. హుస్సేన్. హైమావతి. ధరావత్ శక్రు. బోడ సామ్య. బోడ శ్రీను. బోడ రాంబాబు. డిసి శంకర్. అన్వేష్. మోతిలాల్. ఉపేందర్. కాళోజి. బాలాజీ. శంకర్. ఎల్ఐసి శ్రీను. రాజేష్. నాను. బాసు. సాగర్. కోటిరెడ్డి. సురేష్. ఉపేందర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన కురుమ సంఘం నేతలు

**ఖమ్మం, ఏప్రిల్ 24(జనంసాక్షి)** ఖమ్మం నగర కురుమ సంఘం నేతలు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సమక్షంలో హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మరాటి రమేష్, కార్యదర్శి మాలిగ గౌరి శంకర్ లు ఖమ్మం నగర కురుమ సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలో దొడ్డి కొమురయ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి అభ్యర్థనపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించి, అవసరమైన నిధులను మంజూరు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో కురుమ సంఘం సభ్యుల్లో ఆనందం వ్యక్తమైంది. మంత్రి తుమ్మల స్పందనకు కృతజ్ఞతలు తెలియజేసిన సంఘం పెద్దలు, ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ద్వారా సమాజానికి మరింత ఉపయోగం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు దయ్యాల నాగేశ్వరరావు, కాటం యాదయ్య, గొరిగె నాగులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

## సర్పంచ్ చిల్ల మధురవేణి సురేష్

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

**రామన్నపేట, ఏప్రిల్ 24 (జనంసాక్షి):** ఉపాధి హామీ కూలీలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ చిల్ల మధురవేణి సురేష్ సూచించారు. శుక్రవారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఉపాధి హామీ పనులను గ్రామ కార్యదర్శి ఉమా శంకర్ తో కలిసి పరిశీలించారు. ఉపాధి హామీ పథకం పనుల్లో పనిచేస్తున్న కూలీలకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఓఆర్ఎస్ ప్యాకెట్లను, తాగు నీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండలో పనిచేసే సమయంలో తరచూ నీరు తాగడం, తలపై టోపీ లేక తలపాక ధరించాలని సూచించారు. అవసరమైనప్పుడు ఓ ఆర్ ఎస్ ద్రావణం తీసుకోవడం ద్వారా నీరసం, అలసట వంటి సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఉదయశ్రీ, ఏఎన్ఎం కేతమ్మ, నడిగోటి గణేష్, జోగు కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామపం చాయతీలో సభ

**చింతలపాలెం (జనంసాక్షి)** చింతలపాలెం మండలం, గుడిమల్కాపురం గ్రామంలో ఉప సర్పంచ్ మేడిశెట్టి నర్సింహారావు అధ్యక్షతన గ్రామపంచాయతీలో జరిగిన సభలో పాల్గొన్న మాజీ ఎంపీపీ పోలనెడి శ్రీనివాసరావు,కారదర్శి సిసింద్రీ,గల్లా అంజమ్మ,చిలక రెడ్డి,ఆనంగి త్రివేణి, యంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు రామ ప్రభాకర్ ,అవుకు నాగేశ్వరావు,గై సత్యనారాయ ణ ,ఏఎన్ఎంలు,అంగన్వాడీ టిచర్లు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు. మనదేశం లో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్స వం ఏట ఏప్రిల్ 24 న నిర్వహిస్తారు. స్థానిక పాలన వ్యవహారంలను సమర్ధవంతంగా నిర్వహించడంలో పంచాయతీరాజ్ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తాయి. గ్రామిణ అభివృద్ధిని ప్రోత్సహించడం లో సామాజిక సాధకారతలో వీటి పాత్రను ప్రజలకు తెలియజేయడం ఈరోజు ముఖ్య ఉద్దేశం భారత రాజ్యాంగంలోని 40 వ నిబంధన పంచాయతీరాజ్ సంస్థను ఏర్పాటు చేయాలని పేర్కొంటుంది. మనదేశంలో మూఢంచేల పంచాయతీ రాజ్ వ్యవస్థ అమల్లో ఉంది 1993 ఏప్రిల్ 24 న 73వ రాజ్యాంగ సవరణ అమలులోకి వచ్చినది. అప్పటి ప్రధాని 2010 వ సంవత్సరంలో మన్మోహన్ సింగ్ అమలులోకి తెచ్చారు .ఇలా అధికార వికేంద్రీకరణానికి గ్రామ స్వరాజ్యానికి దారి తీసిన మైలురాయి , పంచాయతీలు అంటే కేవలం పాలన కాదు గ్రామిణ ప్రజల భాగ్యస్వామ్యం అభివృద్ధి పనులు మౌలిక సదుపాయా లు కల్పన సామాజిక న్యాయం,పంచా యతీల ద్వారానే అట్టడుగు స్థాయికి అందుతాయి.గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం పంచాయతీలు పారదర్శకం గా జవాబు దారీతనంతో పని చేసిన ప్పుడే సాధ్యమవుతాయి. గ్రామాభివృద్ధి దేశాభివృద్ధి అని నమ్ముతూ మన పంచాయతీ ని ఆదర్శంగా తీర్చిదిద్దటం లో అందరం భాగస్వాములు అవుదాం అని పిలుపునిచ్చారు.



# ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి - ఆత్మహత్య కాదు, ప్రభుత్వ హత్య : బీజేపీ నేత కొండా గోపి

**చింతకాని, ఏప్రిల్ 24 (జనంసాక్షి)** తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమస్యలు మరోసారి విషాదానికి దారితీశాయి. నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మరణం పట్ల చింతకాని బీజేపీ మండల అధ్యక్షుడు కొండా గోపి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనను “ఆత్మహత్య కాదు, ప్రభుత్వ హత్య”గా అభివర్ణించారు. ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే ఈ విషాదం చోటుచేసుకుందని ఆయన ఆరోపించారు. తీవ్ర మనస్తాపానికి గురైన శంకర్ గౌడ్ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, 80 శాతం కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చివరకు మృతి చెందాడు. మొదట వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స అందించిన అనంతరం, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్‌కు తరలించినప్పటికీ ఆయన ప్రాణాలు నిలవలేకపోయాయి. ఈ ఘటనపై స్పందించిన కొండా గోపి, మృతుడి కుటుంబానికి తక్షణమే రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, అలాగే కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



# ఉపాధి హామీని నిర్వీర్యం చేసే మోడీ కుట్రను తిప్పి కొట్టాలి

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య పిలుపు

**మాడుగులపల్లి, ఏప్రిల్ 24 ( జనంసాక్షి ):** కేంద్రంలోని బీజేపీ కూటమి ప్రభుత్వం పేద ప్రజల జీవనాధారమైన మహాత్మా గాంధీ గ్రామిణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ధ్వజమెత్తారు శుక్రవారం నాడు మాడుగులపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, కూలీలను ఉద్దేశించి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు 2005లో వ్యవసాయ కూలీలు పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని రద్దు చేసి, మోడీ ప్రభుత్వం వి.బి.జి. రామ్ జీ అనే కొత్త బిల్లును తీసుకురావడం వెనుక పేదల పొట్టకొట్టే ఆలోచన ఉందని ఆరోపించారు చట్టం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులు ఇవ్వాలని నిబంధనలు పెట్టడం వల్ల భవిష్యత్తులో ఈ పథకం కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు గ్రామిణ ప్రాంతాలను పట్టణాల్లో విలీనం చేసిన పేరుతో ఉపాధి పనులను రద్దు చేయడం దుర్మార్గమని, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కూడా పనులు కొనసాగించాలని డిమాండ్ చేశారు దేశంలో లాభదాయకమైన ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు కారుచౌకగా కట్టబెడుతూ నిరుద్యోగాన్ని పెంచుతున్నారని విమర్శించారు కేంద్ర ప్రభుత్వ ఈ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 15వ తేదీన నిర్వహించ తలపెట్టిన కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని కూలీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఐలయ్య పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గండమల్ల రాములు, రేమిడాల పరశు రాములు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్ల మహేష్, సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, సీఐటీయూ జిల్లా నాయకులు రొంటి శీను, మండల అధ్యక్షుడు వెంకటాచారి, గ్రామ అధ్యక్షులు కట్ట లింగారెడ్డి, కార్యదర్శి జూకూరి విజయ, ఉపాధి కూలీల సంఘం నాయకులు కట్టా స్వాతి, మేడం సరిత, నీలం లింగయ్య, భద్రమ్మ, యాదమ్మ, సైదమ్మ, నాగరాజు, కళ్యాణి, యల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యానికి గ్రామపంచాయతి పునాదివంటిది

## గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి

**మునగాల, ఏప్రిల్ 24(జనంసాక్షి):**




మండల పరిధిలోని కలకోవ గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించడం జరిగింది. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి గ్రామపంచాయతీ పునాదివంటిదని, ఈ వ్యవస్థ బలంగా ఉన్నప్పుడే దేశం, రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు గ్రామంలో ఉన్న గ్రామ ప్రజలందరూ బహిర్భూమికి బయటకు వెళ్లకుండా మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని, అది ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామ ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. అంతేగాకుండా ప్రాథమిక ఉపకేంద్రం ఏఎన్ఎం నాగమణి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. గ్రామపంచాయతీలో రెండు తీర్మానాలను ప్రవేశ పెట్టడం జరిగింది. శిధిలావస్థలో ఉన్న ఎంపీపీఎస్, పాత బిల్డింగు ప్రమాదకరంగా ఉన్నందున పాఠశాల పిల్లల శ్రేయస్సు దృష్ట్యా దానిని డిస్మెంటల్ చేయడానికి గ్రామసభ సంబంధిత మండల అధికారులకు ప్రతిపాదనలు పంపనయినది. ఈ వేసవి నీటి ఎద్దడి నివారణకు గాను ఒక బోరును అద్దెకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ తీర్మానాలకు గ్రామ ప్రజలు పాలకవర్గం సంపూర్ణంగా మద్దతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్మెన్ లచ్చిరెడ్డి, పాలకవర్గ సభ్యులు పాతకొట్ల రమణ, బొడ్డుపల్లి సావిత్రి, సిద్దుల వీరయ్య, తిప్పని నవ్య, చిర్రా వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకొట్ల నాగరాజు, మాజీ వార్డ్ మెంబర్ బొడ్డుపల్లి శ్రీను, ఏఎన్ఎం నాగమణి, ఆశవర్కర్ దొంతగాని నాగమణి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘోష్ కమిషన్ పై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

**బీబీనగర్ (జనంసాక్షి):**



న్యాయ సూత్రాలకు విరుద్ధంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు చెల్లదని హైకోర్టు ఇచ్చిన తీర్పు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎరుకల సుధాకర్ గౌడ్ అన్నారు. పీసీ ఘోష్ నివేదికపై హైకోర్టు తీర్పు నేపథ్యంలో శుక్రవారం బీబీనగర్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ దూర దృష్టితో ఆలోచించి 94 వేల కోట్లు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు దేశస్థాయిలో ప్రశంసలు వచ్చాయని, ప్రాజెక్టు నిర్మాణంతో రాష్ట్రంలోని 2 కోట్ల 72 లక్షల వరి పంట దిగుబడి జరుగుతుందని పేర్కొన్నారు. కెసిఆర్ హయాంలో 30 లక్షల పంప్ సెట్లు ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది ఏళ్ల కాలంలో ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేకపోయిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర స్థాయిలో అందరి నిపుణులతో చర్చించి, సంప్రదింపులు జరిపాకే పూర్తిస్థాయి అనుమతులతో కేసిఆర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారని, కేవలం మేడిగడ్డ పిల్లర్లు కుంగడాన్ని అడ్డంగా పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీని పై బురద చల్లుతూ అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీటి ఇబ్బందులు తొలగాయని రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందని, రైతుల జీవితాల్లో మార్పు వచ్చిందని అన్నారు. హైకోర్టు తీర్పును గౌరవించి ఇకనైనా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గాదె నరేందర్ రెడ్డి, మల్లగారి శ్రీనివాస్, పిట్టల అశోక్, మండల అధ్యక్షుడు రాచమల్లు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, నాయకులు కొంతం లింగయ్య గౌడ్, మంచాల రవికుమార్, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గూధ శ్రీశైలం, లక్ష్మీనారాయణ, దేవరకొండ శ్రీనివాస్, లింగారెడ్డి, పృథ్వీ, సాయి, భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

## త్వరలో నామినేటెడ్ పదవుల నియామకం

## ఎమ్మెల్యే మందుల సామేలు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, అబ్జర్వర్ కొండేటి మల్లయ్య






**తుంగతుర్తి ఏప్రిల్ 24 (జనంసాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కోసం గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు, టిపిసిసి ఉపాధ్యక్షులు అబ్జర్వర్ కొండేటి మల్లయ్య లు అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య అధ్యక్షతన జరిగిన నియోజక వర్గంలోని ఆరు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షుల ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని, వారికే పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు దక్కుతాయని అన్నారు, పార్టీలో మూడు సంవత్సరాలు పాటు పని చేసిన వారికి పార్టీ పదవులు ఇచ్చేలా అధిష్టానం నిర్ణయించిందన్నారు. దీనిని కూడా సవరించి టీపీసీసీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను ప్రభుత్వం గుర్తింపు ఇస్తుందన్నా రు. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలు అందలేదన్నారు. అనంతరం ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ. తుంగతుర్తి నియోజకవర్గ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తానని, నియోజకవర్గ ఏర్పడినప్పటి నుంచి కూడా అభివృద్ధికి నోచుకోలేవడం లేదని , రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో అత్యంత వెనకబడిన నియోజకవర్గ తుంగతుర్తి అన్నారు. ఈ తుంగతుర్తి ప్రాంతంలో ఏదో ఒకటి చేయాలనే దృఢసంకల్పంతో ఉన్నానని, తాను ఖచ్చితంగా అభివృద్ధి చేసి తీరుతానన్నారు. ఇప్పటికే నియోజక వర్గంలో 200 కోట్లకు పైగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు, ముఖ్యంగా ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం తో పాటు, మొదటి విడతలో ఎంపికైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు, రెండో విడత కింద నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కానున్నట్లు తెలిపారు,

సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం పేద ప్రజల సంక్షేమ కోసం పని చేస్తున్నారని, ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, హాస్టల్లో మెస్ ఛార్జీలను పెంచడం, రైతు రుణమాఫీ, పేదలకు ఉచిత కరెంటు, 500 కే గ్యాస్ సిలిండర్ తదితర సంక్షేమ పథకాలు చేపట్టిం దన్నారు, త్వరలో జరగనున్న ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ బూత్ కమిటీలు ఏర్పాటు చేసి కార్యకర్తల సమన్వయంతో ఎంపిక చేయాలన్నారు, ఎందరో అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ కేసీఆర్ కుటుంబ పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసుగు చెందా రన్నారు. ఇప్పుడు అదే కుటుంబంలో ఆస్తుల పం పకాల పంచాయతీ జరుగుతుందన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా రంజక పాలన సాగుతుందన్నారు. ప్రతి కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఏ కష్టం వచ్చిన తనకు తెలియజేస్తే పరిష్కారం చేస్తానన్నారు. పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. పార్టీ కోసం పనిచేసే వారిని గుర్తించి వారికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పార్టీ బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దరూరి యోగానంద చార్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, వివిధ మండలాల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, తోడుసు లింగయ్య, నాగం సుధాకర్ రెడ్డి, అవిలా మల్లు, ఝాన్సీ రెడ్డి, రేగటి రవి, కొండరాజు అజయ్ కుమార్, దాసరి శ్రీను, సర్పంచుల పూర్వ అధ్యక్షులు బికోజి, యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, మహిళా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పిండిప్రోలు కళాశాలలో చదివిన విద్యార్థులు

# ఉన్నత శిఖరాలు అధిరోహించారు

### పిండిప్రోలు కళాశాల టాపర్ యామిని సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ కామల్ల సువార్త

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 24 (జనంసాక్షి)**

పిండిప్రోలు కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ గ్రామానికి, కళాశాలకు మంచి పేరు తీసుకువస్తున్నారని గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త అన్నారు. పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న పిండిప్రోలు గ్రామానికి చెందిన గోకనపల్లి యామిని అత్యధిక మార్కులు సాధించి గ్రామానికి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చినందున పిండిప్రోలు గ్రామపంచాయతీ ఆధ్వర్యం లో యామినికి గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త, ఉపసర్పంచ్ చామకూరి రాజు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. యామిని ని సాల్వతో సత్కరించడం అనంతరం ఈ సందర్భంగా సర్పంచ్ కామల్ల సువార్త మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో పిండిప్రోలు గ్రామానికి చెందిన గోకినపల్లి యామిని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ అభ్యసిస్తుంది కష్టపడి చదివి 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచింది పిండిప్రోలు కళాశాల గ్రామస్తుల అందరి కృషితో 1984లో కళాశాలను ఏర్పాటు చేసుకోగా ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉన్నత పదవులు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు కూడా పట్టుదల, కష్టపడి చదివితే పెద్ద స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చామకూరి రాజు సిపిఎం సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు సిపిఎంఎల్ ప్రజాపంద జిల్లా నాయకులు కమ్మకొమ్మటి నాగేశ్వరరావు గౌతమి విద్యాసంస్థల అధినేత కాంపాటి బాబురావు పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ రామకృష్ణ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పరికిపల్లి చంద్రశేఖర్ గోకినపల్లి బోస్ నవీన్ టిఆర్ఎస్ యూత్ నాయకులు చామకూరి శరత్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కాలేశ్వరం అంశంపై కాంగ్రెస్, బీజేపీ క్షమాపణ చెప్పాలి

### ○ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ○ హాలియాలో బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం

**హాలియా ఏప్రిల్ 24 జనంసాక్షి:**
హాలియా పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ నివాసంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచంద్రనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల పోరాటానికి పూర్తి సంఘీభావం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం నీళ్లు, నిధులు, నియామకాల రంగాల్లో విశేష కృషి చేసి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా 37 లక్షల ఎకరాలకు సాగునీరు అందేలా చేసినట్లు తెలిపారు.మేడిగడ్డ ప్రాజెక్టులో రెండు పిల్లర్లు కుంగిన ఘటనను కారణంగా చూపుతూ, వెంటనే మరమ్మతులు చేసి రైతులకు నీరు అందించే దిశగా చర్యలు తీసుకోవాల్సిన చోట, కేసీఆర్‌ను బదనాం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్టును బోగస్‌గా చిత్రీకరిస్తూ కాంగ్రెస్, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున అసత్య ప్రచారం చేశారని ఆరోపించారు. ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పుతో ఆ ప్రచారాలకు చెంపపెట్టు తగిలిందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కమిషన్ వేసి పలుమార్లు పిలిపించడం ద్వారా మానసిక వేధింపులకు గురిచేయాలనే ప్రయత్నం జరిగిందని విమర్శించారు.ప్రజా సమస్యలను పక్కనబెట్టి రాజకీయ ప్రతీకార ధోరణితో వ్యవహరిస్తున్నారని, గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాలుగా లక్షల కోట్ల కుంభకోణం అంటూ కాలేశ్వరంపై దుష్ప్రచారం చేసిన వారు తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాగార్జునసాగర్ ప్రాంతానికి చెందిన ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతి నిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ప్రజల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రాలు

### ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్

**మునగాల, ఏప్రిల్ 24(జనంసాక్షి):**
వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి విజయరాఘవపురం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని మునగాల మండల పరిషత్ అధికారి రమేష్ దీన్ దయాళ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి కాల సమయంలో వాహనదారులు, బాట సారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ప్రారంభించడం చాలా మంచి పుణ్యకార్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకరి పిచ్చయ్య, ఉప సర్పంచ్ కత్తి వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్‌లు కందుల రమణ, పంచాయతీ అధికారి నరేష్, పంచా యతీ కార్యదర్శి పి. ఉపేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆర్ లింగయ్య, లింగయ్య,బుచ్చిరాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యమే దేశానికి పునాది..

### ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

**చండూరు, ఏప్రిల్ 24 (జనంసాక్షి)**
గ్రామ స్వరాజ్యమే దేశానికి పునాది" అనే నినాదంతో చండూరు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. స్థానిక స్వపరిపాలనలో పంచాయతీల ప్రాముఖ్యతను గుర్తుచేసుకుంటూ, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు ఈ వేడుకల్లో భాగస్వాములయ్యారు.ప్రతి ఏటా ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1993లో ఇదే రోజున భారత రాజ్యాంగంలోని 73వ సవరణ అమలులోకి రావడం ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగబద్ధమైన హోదా లభించింది. ప్రజాస్వామ్యం అట్టడుగు స్థాయికి చేరుకోవడంలో, గ్రామాల్లో నిర్ణయాధికారం ప్రజల చేతుల్లోనే ఉండాలన్న లక్ష్యంతో ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారు.జెండా ఆవిష్కరణ: మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.స్థానిక స్వపరిపాలనలో సర్పంచుల పాత్ర, గ్రామ సభల నిర్వహణ, ప్రజల భాగస్వామ్యంపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు విపులంగా వివరించారు. గ్రామాభివృద్ధిలో స్థానిక సంస్థల పాత్ర ఎంత కీలకమో ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు గుర్తుచేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరాలని, పారదర్శకమైన పాలన అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ



పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ గ్రామాల అభివృద్ధికి చేయాల్సిన పనుల గురించి చర్చించారు.గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతతో పాటు మౌలిక వసతుల కల్పనలో పంచాయతీల పాత్ర అమోఘమని వక్తలు అభిప్రాయపడ్డారు. గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపుదాడులు

### - పోలీసుల అదుపులో 11 మంది... ముగ్గురు పరార్

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 24 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు శుక్రవారం మెరుపుదాడులు చేశారు. దీనికి సంబంధించి టాస్క్ ఫోర్స్ సీఐ రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం...మండలంలోని సారపాక పరిధిలోని జామాయిల్ తోటలో పేకాట స్థావరంపై టాస్కోఫోర్స్ ఎస్ ఐ జలకం ప్రవీణ్, సుమన్, సిబ్బందితో కలిసి దాడులు చేయగా పేకాట ఆడుతున్న 11 మంది జూదరులు పట్టుబడగా ముగ్గురు వ్యక్తులు పరారైనట్లు తెలిపారు. పేకాట జూదరుల నుంచి రూ.57,915 నగదు, రెండు ద్విచక్రవాహనాలు, 13 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని పేకాట నిర్వాహకులను పోలీసుస్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.

## ఇసుక లారీ పట్టివేత

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 24 (జనంసాక్షి)**
ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని బూర్గంపహాడ్ పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని మోతే పట్టీనగర్ గ్రామంలోని గోదావరి నుంచి అక్రమంగా లారీలో ఇసుక తరలిస్తుండగా అందిన సమాచారం మేరకు ఎస్ ఐ దేవ్ సింగ్ తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఇసుక లారీని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

# రాంరెడ్డిపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం.. సర్పంచ్ లపంగి నర్సింహా

### ○జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో ప్రజలకు ఉద్వేగభరిత పిలుపు
### ○"గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు" అంటూ స్ఫూర్తి నింపిన సర్పంచ్
### ○స్వచ్ఛత, పచ్చదనంతో రాష్ట్రంలోనే మోడల్ విలేజ్‌గా మారుస్తామని ధీమా

**మర్రిగూడ, ఏప్రిల్ 24 (జనంసాక్షి)**
మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో శుక్రవారం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు గ్రామస్తుల ఉత్సాహం, చైతన్యం మధ్య అత్యంత ఘనంగా జరిగాయి.ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ లపంగి నర్సింహా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ "గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు. పల్లెలు ప్రగతి పథంలో దూసుకుపోతేనే భారతదేశం ప్రపంచ దేశాలకు దీటుగా నిలుస్తుంది అని ఆయన అన్నారు. "కేవలం ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి రాదు. ఆదర్శ గ్రామ నిర్మాణం అనేది మీ అందరి చైతన్యంతో, మనందరి సహకారంతోనే సాధ్యం. మీరంతా నా వెంట నడిస్తే, రాంరెడ్డిపల్లిని తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్ది చూపిస్తా" అని సర్పంచ్ గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. గ్రామ అభివృద్ధిలో చిన్నాపెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. "మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచు కుంటామో, మన గ్రామాన్ని కూడా అంతే స్వచ్ఛంగా ఉంచు కుందాం. ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటి పచ్చని వాతా వరణాన్ని పెంచు కుందాం" అని సూచించారు. సర్పంచ్ మాటలకు గ్రామస్తుల నుండి అపూర్వ స్పందన లభించింది. "మా సర్పంచ్ మాటల్లో నిజాయితీ ఉంది. మేమంతా ఆయన వెంట నడుస్తాం" అని యువకులు, మహిళలు నినదించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొగాకు పెద్ద సైదులు, కార్యదర్శి నజీరా, వార్డు సభ్యులు లపంగి మహేందర్, భీమనగోని మల్లమ్మ, అంగన్వాడీ టీచర్లు రంగినేని శారద, మునగాల అరుణ, వీబీకే రంగినేని చంద్రకళ, గ్రామ శాఖ అధ్యక్షుడు కారింగు నర్సింహా, వెన్నమనేని సుధాకర్ రావు, పల్లేటి రవీందర్, కొండ మహేందర్, యాదయ్య తదితర పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



## పేకాట రాయుళ్ల అరెస్టు.. కేసు నమోదు

**రాజాపేట ఏప్రిల్ 24( జనంసాక్షి):**
రాజపేట మల్లన్న గుట్ట దగ్గర పేకాట ఆడుతున్న పదకొండు మంది వ్యక్తులను అరెస్ట్ చేయగా, మరో ముగ్గురు పరారీ లో ఉన్నట్లు ఎస్సై లింగారెడ్డి తెలిపారు. శుక్రవారం రాజపేట శివారు లో గల మల్లన్న గుట్ట పైన గల ఆంజనేయ స్వామి గుడి దగ్గర లో స్థలం లో పేకాట అడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు రాజపేట ఎస్ ఐ లింగా రెడ్డి, సిబ్బంది యాదయ్య, మారుతి, ప్రదీప్,మహేష్, నరేందర్, ఘన్సీరామ్ లు పేకాట స్థావరం పై దాడి చేసి పదకొండు మంది నిందితులు చాకలి వెంకటేష్, బట్టికారి యాదా గౌడ్,మేకల మోహన్,శ్రీరామ్ సంతోష్, పిట్లా ప్రవీణ్,ఎండి. రహీమ్,నవ్వులపల్లి రాజు, కీచనగరి ఎల్లయ్య,దండు చంద్రశేఖర్, జూపల్లి సాయిరాం, గౌటె బాస్కర్ తండ్రి నర్సింహులు లను అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు నిందితులు పరారీ లో ఉన్నారు. వారి వద్ద నుండి 62,800/-రూపాయల నగదు, రెండు సెట్ ల పేక ముక్కలు, 9 సెల్ ఫోన్లు లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి అట్టి వ్యక్తుల ను విచారణ నిమిత్తం స్టేషన్కు తరలించినట్టు తెలిపారు. ఎవరైనా పేకాట, అసాంఘిక, చట్ట వ్యతిరేక చర్యలకి పాల్పడినట్లుఅయితే, చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఎస్సై లింగారెడ్డి హెచ్చరించారు.

## ఆర్టీసీ కార్మికుల ను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానికి సకల జనుల సెగ తప్పదు

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం



**మధిర ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని పలు ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి ఆర్టీసీ కార్మికులు సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సకల జనుల సెగ తప్పదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దొండపాటి రమేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవికుమార్ యగంళ ఆనందరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు గురువారం మధిర ఆర్టీసీ డిపో వద్ద జరిగిన ఆర్టీసీ కార్మికుల సమ్మెకు వారు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చూపిద్దని రెండు సంవత్సరాల నుంచి ఆర్టీసీ కార్మికులు ఎదురుచూస్తున్న పరిష్కారం చూపుకోవటంతో కార్మికులు ఆందోళన బాటకు దారి తీసింది వారు పేర్కొన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే సకల ఉద్యోగులు మరో సకల జనుల సమ్మెకు సిద్ధమవుతారని వారు ప్రభుత్వానికి గుర్తు చేశారు. తక్షణమే ఆర్టీసీ కార్మికుల తో చర్చించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వంపై ప్రజల ఉద్యోగుల నమ్మకం తగ్గిందని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల పట్ల అనుసరించిన తీరు ఆ ప్రభుత్వానికి ఏం జరిగిందో గుర్తుంచుకోవాలని వారు తెలిపారు. ఆర్టీసీ కార్మికులు లేకుండా ఆర్టీసీ నడిపించే ప్రయత్నం సరి అయింది కాదని వారు పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించి ఆర్టీసీ సౌకర్యం ప్రజలకు అందించాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రభుత్వం మీద ఆశలు పెట్టుకొని ఇప్పటికే అనేక రంగాల ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన బాటకు సమాయుత్వం అవుతున్నారని వారు అన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా సెక్టార్ స్థాయి గ్రాడ్యుయేషన్ డే

### - అభినందించిన జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు

**మునగాల, ఏప్రిల్ 24(జనంసాక్షి):** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సెక్టార్ స్థాయి గ్రాడ్యుయేషన్ డే (పట్టభద్రుల దినోత్సవం) వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, నేటి విద్యా విధానంలో కార్పొరేట్ పాఠశాలలు ఫీజులు వసూలు చేస్తున్న తరుణంలో మాధవరం సెక్టార్ అంగన్వాడి కేంద్రంలో ఒక సరికొత్త వరవడికతో శ్రీకారం చుట్టిందని ప్రశంసించారు. ప్రైవేట్ ప్రీస్కూళ్లకు ధీటుగా చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి అంగన్వాడి విద్య నాణ్యతను చాటి చెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పారిజాత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాళ్, గ్రామ సర్పంచ్ సురేందర్ రెడ్డి, మాధవరం సెక్టార్ సూపర్వైజర్ స్వర్ణలత, గ్రామ పంచాయతీ సెక్రెటరీ అక్షిత, స్కూల్ హెడ్ మాస్టర్ సత్యనారాయణ, మాధవరం సెక్టార్ లోని అంగన్వాడి టీచర్స్, ఆయాలు, చిన్నారి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సూర్యాపేట మున్సిపాలిటీని ప్రథమ స్థానంలో నిలపాలి క్షేత్రస్థాయిలో ఆర్‌పిల పాత్ర కీలకం

అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. పనితీరు మెరుగుపరచుకొని ఆదర్శంగా ఉండాలన్నారు. స్త్రీ నిధి లోన్లు రికవరి చేయాలని, కట్టని వారి పట్ల కొంచెం కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందన్నారు. అర్హులైన వారికి మాత్రమే రుణాలు ఇవ్వాలని అన్నారు. నిబద్ధతతో పని చేసి సూర్యాపేట మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎవరి వత్తిడి లేకుండా మీ పనిని సవ్యంగా చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో సూర్యాపేట మున్సిపాలిటీని ప్రథమ స్థానంలో నిలపాలని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ నెంబర్ వన్ గా నిలపాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. బస్సులు, పెట్రోల్ బంక్, ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుకు అవకాశం కల్పించిన ఘనత ప్రజాపాలన ప్రభుత్వానిదే అన్నారు. ఆర్పిలకు సమావేశం మందిరం, డ్రెస్ కోడ్ కు నిధులు మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో పిడి రమేష్ నాయక్, ఏడిఎంసీలు రేణుక, వసంత్ కుమార్, టీఎంసీ శ్వేత, ఏవో లష్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

### - సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ



**మునగాల ఏప్రిల్ 24 (జనంసాక్షి):** గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సిద్ధించాలంటే ప్రతి పౌరుడు గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని నర్సింహాపురం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో శు క్రవారం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ, నాడు గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సిద్ధించాలంటే పల్లెలు బాగుండాలని, పల్లెలు బాగుంటేనే రాష్ట్రాలు దేశం బాగుంటుందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ పంచాయతీలు కీలకమని ఆ వ్యవస్థ బలంగా ఉన్నప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని ఆయన అన్నారు. అలాగే గ్రామ సభలు గ్రామ అభివృద్ధికి ఎంతో దోహతపడతాయని, అలాగే ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవాలని, గ్రామంలో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని సూచించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా అందరూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని సామూహిక ప్రతిజ్ఞ చేశారు. అలాగే గ్రామంలో వివిధరకాల పనుల తీర్మానాలను ఏకగ్రీవంగా తీర్మానించారు. గ్రామంలో ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవాలయ ప్రధాన అర్చకుల వేతనం గురించి చర్చించి సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, వార్డ్ సభ్యులు వీరబోయిన నరేష్, రేవూరి కళ్యాణి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, అంగన్వాడీ ఆశ సమబావన సంఘం లీడర్లు, గ్రామ పెద్దలు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ రెడ్డిని పరామార్సించిన మాజీఎమ్మెల్యే భగత్



**హాలియా జనంసాక్షి ఏప్రిల్ 24** హాలియా పట్టణం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి గారి తండ్రి గోపాల్ రెడ్డి గారు అనారోగ్యంతో బాధపడుతున్నారన్న విషయాన్ని తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కర్ణ నర్సిరెడ్డి, మాజి హాలియా మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు,2 వ వార్డ్ అధ్యక్షులు గడ్డం సోము,యూత్ అధ్యక్షులు పగడోజు సైదా చారి, 8 వ వార్డ్ ఇంచార్జి పిల్లి వెంకట్,6 వ వార్డ్ అధ్యక్షులు రావులపాటి యల్లయ్య, 12వ వార్డ్ ఇంచార్జ పెరుమాళ్ళ రాంబాబు,మెండే సైదులు తదితరులు పాల్గొన్నారు..

## కల్వకుంట్ల కవితక్క సభను విజయవంతం చేయండి

### తెలంగాణ మాధవక్క

**మునుగోడు ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** మునుగోడు నియోజకవర్గ హెడ్ క్వార్టర్ లోని అంబేడ్కర్ స్టార్చ్ సమీపంలో తెలంగాణ జాగృతి అధినేత కల్వకుంట్ల కవిత పార్టీ ఆవిర్భావ సభ యొక్క పోస్టర్ ను మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ తెలంగాణ మాధవక్క, జాగృతి రాష్ట్ర నాయకులు మేడి నరేష్, మండల నాయకులు కారింగ్ మహేష్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాధవక్క మాట్లాడుతూ రేపు జరగబోయే మేడ్చల్ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లత, రామలింగయ్య, అనిల్, వంశీ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.




## జనగణన ప్రక్రియలో స్వీయ గణన విధానం అత్యంత కీలకం

### ఎంపీడీవో జలంధర్ రెడ్డి





**వలిగొండ, ఏప్రిల్ 24 (జనంసాక్షి)** జనగణన కార్యక్రమంలో భాగంగా స్వీయ గణన పై విస్తృత అవగాహన కల్పించేందుకు వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ముఖ్య సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2027 జనగణన ప్రక్రియలో స్వీయ గణన విధానం అత్యంత కీలకమని, ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను సరైన విధంగా నమోదు చేసుకోవడం ద్వారా ఖచ్చితమైన గణాంకాలు సేకరించబడతాయని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానాన్ని గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయా ల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని పేర్కొన్నారు. సమావేశానికి హాజరైన మండల తహసీల్దార్ దశరథ నాయక్ మాట్లాడుతూ జనగణనలో పొందిన సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు మూలస్తంభమని, ప్రతి కుటుంబం తమ వివరాలను సమగ్రంగా అందించాలని సూచించారు. మండల పంచాయతీ అధికారి వై. ప్రేమలత గ్రామస్థాయిలో పంచాయతీ సెక్రటరీలు ప్రజలకు సరైన మార్గదర్శకత్వం ఇవ్వాలని, అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని పంచాయతీ సెక్రటరీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొని స్వీయ గణన ప్రక్రియపై వివరణాత్మక చర్చ జరిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# ధాన్యం కొనుగోలు చేయాలంటూ రైతులతో కలిసి నిరాహార దీక్ష చేపట్టిన సర్పంచ్

**కల్లూరు ఏప్రిల్ 24(జనంసాక్షి)**

కల్లూరు మండల పరిధి గోకవరం సర్పంచ్ గూగులోతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలువురు రైతులు కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని శుక్రవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసరావు పలువురు రైతులు మాట్లాడారు. గోకవరం పంచాయతీ ఎర్రబంజర గ్రామంలో కొర్లగూడెం సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి 20 రోజులు గడుస్తున్న నేటి వరకు ఒక ధాన్యం గింజ ప్రభుత్వపరంగా కొనుగోలు చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగి సీజన్ లో పండించిన ధాన్యాని ఆరబెట్టి20రోజులుగడుస్తున్న మండలస్థాయి ,అధికారులు, సొసైటీ అధికారులు ఎవరు కూడా కొనుగోలు కేంద్రం వైపు కన్నెత్తి చూడటం లేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఆరపోసుకునేందుకు అద్దెకి తెచ్చిన పట్టాలకు, అద్దె కట్టే పరిస్థితిలలో రైతులు లేరని గ్రామ సర్పంచ్ గుగులోత్ శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కాంటాలు ప్రారంభించి కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రానికి ధాన్యం తరలించి ఆరబోసుకున్న రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తానే స్వయంగా రైతులతో కలిసి నిరాహార దీక్ష చేపట్టినట్టు సర్పంచ్ గుగులోతు శ్రీనివాసరావు తెలిపారు.. రైతులకు న్యాయం చేసే వరకు మా పోరాటం ఆగదని, సంబంధిత అధికారులు, జిల్లా అధికారులు స్పందించి రైతుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మహిళలు పాల్గొన్నారు.





# మధిర ఆర్టీసీ కార్మికులు ఆందోళన

**ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

**మధిర, ఏప్రిల్ 24 (జనంసాక్షి):**

తెలంగాణలో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల నిరసనలు మిన్నంటాయి.వరంగల్ జిల్లా నర్సంపేట డిపోకు చెందిన శంకర్ గౌడ్,సమ్మెలో భాగంగా తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఆత్మహత్యాయత్నం చేసి,చికిత్స పొందుతూ మరణించారు.శంకర్ గౌడ్ మృతితో మధిర ఆర్టీసీ కార్మికులు,జేఏసీ నేతలు ఆందోళన తీవ్రతరం చేశారు. శుక్రవారం ఆర్టీసీ డిపో నుంచి కార్మికులు జేఏసీ నేతలు భారీ ర్యాలీగా ఆర్ వి కాంప్లెక్స్ చేరుకొని అఖిలపక్ష నాయకులతో కలిసి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ,ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలి,వేతన సవరణ పిఆర్సి పెండింగ్ బకాయిల చెల్లించాలన్నారు.ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ప్రైవేట్ డ్రైవర్లను ప్రోత్సహిస్తుందని వక్తలు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ మధు గౌడ్, ధనుంజయ గౌడ్ లకు

# అంతిమ వీడుకోలు

## కడసారి చూపు కోసం కదిలిన జనం

**కనగల్లు, ఏప్రిల్ 24 (జనంసాక్షి)**






ఈనెల 22న చేపూర్ ఎక్స్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృత్యు ఒడిలోకి వెళ్లిన కనగల్ గ్రామానికి చెందిన నర్సింగ్ ధనుంజయ గౌడ్, నర్సింగ్ మధు గౌడుల అంతి యాత్ర కుటుంబ సభ్యులు, ఆత్మీయ మిత్రులు, గ్రామ ప్రజలు, పార్టీ నాయకుల మధ్య శు క్రవారం కొనసాగింది. అంతిమయాత్ర కొనసాగుతున్న సమయములో డబ్బు కళాకారులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని చప్పట్లతో వారిని స్మరించుకుంటూ పాటలు పాడుతూ స్మశాన వాటికలో వారి చితికి నిప్పంటించారు. నర్సింగ్ మధు గౌడ్ కు మగసంతాన లేకపోవడంతో కూతురే తలకొరివి పెట్టింది. మధు గౌడ్ మృతితో ఆయన కుటుంబం తీరని శోకసముద్రంలో మునిగిపోయింది .వారి కన్నీటి రోదనలు విన్న ప్రతి ఒక్కరు శోకసముద్రంలో మునిగిపోయారు. ఒకే కుటుంబంలో ఇద్దరు మరణించడంతో వారి కడసారి చివరి చూపు కోసం గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంతిమ వీడుకోలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లునర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, చిట్ల వెంకటేశం,స్థానిక సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్, మాజీ సర్పంచ్ లు నర్సింగ్ సునీత కృష్ణయ్య గౌడ్, చిట్ల లింగయ్య, హఫీజ్, ఎం డి జియావుద్దీన్, ఉప సర్పంచ్ మండల చంద్రయ్య, సింగం పెద్దలు, షేక్ కరిముల్లా, దోమలపల్లి యాదగిరి, నక్కల రమేష్, వేముల నరహరి, నెలగందరాశి మహేష్, పందుల రాజా, మట్టిపెల్లి వెంకటేశం, సోమగోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే కంచర్ల ఆర్థిక సహాయం..**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నర్సింగ్ మధు గౌడ్, నర్సింగ్ ధనుంజయ గౌడ్ మృతదేహాలను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సందర్శించి మధు గౌడ్ కుటుంబానికి 2 లక్షలు, ధనంజయ గౌడ్ కుటుంబానికి 1 ఒక లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేసి కన్నీరు మున్నీరుగ ఏడుస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆయుధగోని యాదయ్య గౌడ్, మాజీ ఎంపీపీ ఎస్కే కరీం పాషా, మాజీ ఎంపిటిసి పాలకూరి సైదులు గౌడ్, మాజీ సర్పంచులు కడారి కృష్ణయ్య, జి ఎడవెల్లి కో-ఆపరేటివ్ మాజీ చైర్మన్ డి శ్రీనివాస్, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, వంగాల వెంకట్ రెడ్డి, రాయలగిరి, లు ఉన్నారు.

# కాళేశ్వరం తీర్పు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు

- ◆ పాలన చేతకాక కెసిఆర్ పై దుష్ప్రచారం ◆ హైకోర్టు తీర్పుతో కడిగిన ముత్యంలా కేసీఆర్
- ◆ అబద్ధపు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను వంచిస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం
- ◆ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్

**టేకులపల్లి, ఏప్రిల్ 24(జనంసాక్షి):**

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పిసి ఘోస్ కమిషన్ ఇచ్చిన నివేదికను నిలిపివేస్తూ తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టు లాంటిదని టేకులపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర వరప్రసాద్, బోడ బాలు నాయక్, జిల్లా నాయకులు భూక్య దల్ సింగ్ నాయక్ లు అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజాపాలనంటూ ప్రగల్బాలు పలికే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి కాళేశ్వరంలో లక్ష కోట్లు అవినీతి జరిగిందని కెసిఆర్, హరీష్ రావులపై దుష్ప్రచారం చేస్తూ ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతకాక తెలంగాణ ప్రజలను వంచిస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం విషయంలో తొలి ముఖ్యమంత్రి కేసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావుకి హైకోర్టులో భారీ ఊరట కలిగిందని, కడిగిన ముత్యంలా తెలంగాణ ప్రజల ముందు ఉన్నారన్నారు.ఇది తెలంగాణ ప్రజల విజయంగా పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బిఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి, మాజీ మంత్రి హరీష్ రావు కు హైకోర్టులో భారీ ఊరట లభించడం హర్షనీయమని అన్నారు. ఇది కేవలం బిఆర్ఎస్ విజయం మాత్రమే కాదని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షల విజయానికి సంకేతం అన్నారు. చావు నోట్లో తలపెట్టి ఉద్యమ కెరటంలా ఎగిసిపడి తెలంగాణను సాధించిన కెసిఆర్ ను రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేస్తానని ప్రగల్బాలు పలుకుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికలు రావాలని సవాల్ విసిరారు.జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై స్పందించిన హైకోర్టు ఈ నివేదిక ఆధారంగా ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని పిసి కమిషన్ తన విచారణలో ఎలాంటి కనీస నిబంధనలు పాటించ లేదని అన్నారు. 2025 జూలైలో ప్రభుత్వం సమర్పించిన ఈ రిపోర్టు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని తెలంగాణ ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర వరప్రదాయని ప్రాజెక్టు అని ఇప్పటికీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ప్రభుత్వం అదే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే వ్యవసాయానికి సాగునీరు అందిస్తుందని ఆ విషయాన్ని మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను యావత్ తెలంగాణ ప్రజానీకం గమనిస్తున్నారని, రాజకీయ కక్షతో ప్రాజెక్టు ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తే రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు ఏ విధమైన స్పష్టమైన తీర్పు ఇచ్చిందో అదే విధంగా ప్రజలు కూడా తగిన రీతిలో బుద్ధి చెబుతా రని, ఎప్పటికైనా సత్యం మాత్రమే జయిస్తుందని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కీర్తిని ఎవరు చెరిపి వేయలేరని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీలు భూక్య బాల కృష్ణ, జాలాది అప్పారావు,మహిళా మండల అధ్య క్షురాలు ఆమెడ రేణుక నాగభూషణం, నామాల బిక్షం, అంగోతు లక్పతి సర్పంచులు నాకా నాయక్,బానోత్ రామా నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి మౌలానా, ఉద్యమ నాయకులు భూక్య లాలు నాయక్, కొండ బత్తుల శ్యామ్ ప్రశాంత్, మహిళా మండల అధ్యక్షురాలు ఆమెడ రేణుక నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్టియుతో సాధ్యం



**సూర్యాపేట(జనంసాక్షి):** రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించిన ఘనత పిఆర్టియుకే దక్కిందని ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో జరిగిన పసునూరి వెంకట్ రాంరెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు వయో పరిమితి పెంపు, మెరుగైన పిఆర్సీ , పదోన్నతులు , బదిలీలు పీఆర్టీయూ సంఘం చేసిన కృషి మూలంగానే సాధ్యమైంద న్నారు. పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉద్యోగులతో పాటుగా అన్ని సౌకర్యాలు కల్పించిన ఘనత పీఆర్టీయూ సంఘానికే దక్కిందని తెలిపారు.రాబోయే కాలంలో మంచి పిఆర్సీ ఇప్పించడంతోపాటుగా జులై మాసంలో బదిలీలు జరిపించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.హెల్త్ కార్డుల మంజూరు ప్రక్రియ కొలిక్కి వచ్చిందని, నెల రోజుల్లోనే ఉపాధ్యాయు లందరికీ నగదు రహిత హెల్త్ కార్డులు మంజూరు కానున్నాయని తెలిపారు.పెండింగ్ బిల్లుల విడుదల కోసం రెండు విడతల్లో మొత్తం క్లియర్ అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.అనంతరం ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ సమాజం లో అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైందన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటుగా సమాజంలో మంచి మార్పునకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పందిరి విష్ణుకుమార్, మద్దిరాల మండల ప్రధాన కార్యదర్శి బాణాల శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ మాసపత్రిక సంపాదక వర్గ సభ్యులు పప్పుల వీరబాబు, క్రమశిక్షణ సంఘం కమిటీ మెంబర్ కందుకూరి శివశంకర్ , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు షరీఫ్ ఉన్నేసా బేగం, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గోలి వెంకటకృష్ణారెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మేడిపల్లి శ్రీనివాస్,అల్లాడి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు కృష్ణయ్య,ప్రధాన కార్యదర్శి ఉప్పు నాగయ్య, ప్రధానోపాధ్యాయులు గంగరాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దండగుల ఎల్లయ్య, గుగులోత్ తావీర్య, లక్ష్మణ్ రావు, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, హరికిషన్, వెంకట్ రెడ్డి, చంద్రారెడ్డి, గవాస్కర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాములు, మండల బాధ్యులు వంశీ, రాజేందర్ రెడ్డి, సత్యనారాయణ, విజయ్, సరిత, నవీన్, శ్రీనివాస్ జిల్లాలోని మండలాల అధ్యక్షులు శంకర్ ప్రసాద్, బషీర్, వినోద్, వాసుదేవరెడ్డి, సైదులు, చంద్రశేఖర్, చక్రధర్, ప్రధాన కార్యదర్శులు రవీందర్, పురుషోత్తం, శ్రీనివాస్, చౌదర్ రెడ్డి, కిరణ్ , జగన్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుతో పాటు కళల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

### ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్

### పౌర్ణమి ఫోక్ టీవీ డాన్స్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు ప్రారంభం

**చౌటుప్పల్, ఏప్రిల్ 24(జనం సాక్షి)** విద్యార్థులు చదువుతో పాటు కళల పట్ల కూడా ఆసక్తి పెంచుకోవాలని ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నూతనంగా పౌర్ణమి ఫోక్ టీవీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మర్ స్పెషల్ డాన్స్ క్యాంప్‌ను శుక్రవారం ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాన్స్ క్యాంప్‌లు యువతలోని ప్రతిభను వెలికితీయడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా, విద్యార్థులు తమలో ఉన్న సృజనాత్మకతను పెంపొందించుకోవాలన్నారు. వేసవి సెలవులను వృథా చేయకుండా పిల్లలు ఇలాంటి క్యాంపుల ద్వారా జానపద, ఆధునిక నృత్య రీతుల్లో పట్టు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ డైరెక్టర్ ఇ.ఎల్.వి.అశోక్, మున్సిపల్ కౌన్సిలర్లు ఉమా మహేశ్వరి, బుడ్డ సురేష్, స్టూడియో మేనేజింగ్ డైరెక్టర్ ఆకుల శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలకు నిదర్శనం కోర్టు స్టే : బిఆర్ఎస్



**రాజాపేట ఏప్రిల్ 24 (జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు చేసి అధికారంలోకి వచ్చిందని బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ అన్నారు. శుక్రవారం రాజపేట మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వ కుట్రలు భగ్నం అయ్యి హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కుట్రలకు గట్టి చెంపపెట్టు అన్నారు.ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే ఇవ్వడంతో ఈ రాజకీయ కక్షసాధింపు చర్యకు ఎదురు దెబ్బ తగిలిందన్నారు.ఈ సమావేశం లో మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్,గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్రగోకుల జశ్వంత్,పల్లె సంతోష్ గౌడ్,కాకల్ల ఉపేందర్, మర్ల నాగరాజు, చెరుకు కనకయ్య, పంబ కర్ణాకర్, బొంగోన ఉపలయ్య,నాగిర్తి గోపి,యమ్మ భాస్కర్, పాండవుల భిక్షపతి,అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

### బూరుగుపల్లి లో పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు

**రాజాపేట ఏప్రిల్ 24 ( జనంసాక్షి):** గ్రామపంచాయతీ దినోత్సవ వేడుకల సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో సామూహిక ప్రతిజ్ఞ చేశారు. శుక్రవారం రాజపేట మండలం బూరుగుపల్లి గ్రామ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా సర్పంచ్ చింతల సంపత్ ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సంపత్ మాట్లాడుతూ గ్రామంలో స్వచ్ఛత, పరిశుభ్రత గురించి గ్రామస్తులకు వివరించి, సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మక్తాల శ్రీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వానరాశి సాయిలు, వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్ మాధవి, ఆశా వర్కర్ ఇప్పల కవిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సంపద సృష్టిస్తున్న కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్న మోడీ ప్రభుత్వం

### ఉపాధి పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించి కార్మికులను ఆదుకోవాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ డిమాండ్





**యాదాద్రి భువనగిరి (జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 24(జనంసాక్షి):** ఉపాధి హామీ కార్మికులు గ్రామీణ ప్రాంతాల్లో సంపద సృష్టికర్తలగా వ్యవహరిస్తున్నారని అలాంటి సంపద సృష్టికర్తలను ఉపాధి నుండి దూరం చేయడానికి మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ విమర్శించారు. ఇప్పటికైనా ఉపాధి హామీ కార్మికుల పని ప్రదేశంలో మౌలిక వసతులను కల్పించి కార్మికులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆత్మకూరు మండల పరిధిలోని కూరెళ్ల గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కార్మికుల సమస్యలను తెసులుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కార్మికులు కేవలం పనులు చేయడం లేదని మౌలిక సదుపాయాల కల్పన ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని తెలిపారు. ఉపాధి హామీ ద్వారా చెరువుల్లో పూడికతీత, గట్ల నిర్మాణము, మట్టి పనులు, రహదారుల నిర్మాణము, కాలువల నిర్మాణము మరియు మొక్కలు నాటడం వంటి పనుల ద్వారా ఉపాధి కూలీలు గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తులను పెంచుతున్నారని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధి హామీ కార్మికులను పనుల నుండి దూరం చేయడానికి మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి విబి - జి రాంజీ చట్టం తెచ్చారని విమర్శించారు. ఇప్పటికైనా పాత చట్టాన్ని కొనసాగించి, ఈ- కేవైసీని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో కార్మికులు ఎర్రటి ఎండకు ఎండుతూ తాగడానికి నీళ్లు లేక, ప్రమాదం జరిగితే మెడికల్ కిట్టు లేక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా పని ప్రదేశం మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని, ప్రమాదంలో చనిపోతే 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, గాయపడితే కోలుకునే వరకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు. వీటి సాధన కోసం మే 4 న కూరెళ్ళ గ్రామంలో నిర్వహిస్తున్న మండల స్థాయి సదస్సులో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వేముల భిక్షం, మండల కన్వీనర్ తుమ్మలగూడెం యాదయ్య, గ్రామ ఉపసర్పంచ్ హనుమంతుల రమేష్, గ్రామ నాయకులు మరిపల్లి మల్లయ్య, బండ బీరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సుధా గాని యాదమ్మ, కార్మికులు నాగమణి, రమణ, నిర్మల, లక్ష్మీనరసమ్మ, మల్లమ్మ, ముత్తమ్మ, సోమమ్మ, సప్నా, బుచ్చమ్మ, పూలమ్మ, పద్మ, కవిత, మాధవి, మంగమ్మ, ఉపేంద్ర, చంద్రమ్మ, సుజాత, సిద్ధమ, లచ్చమ్మ, నరసమ్మ, పూలమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.